వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

గోపాల్‌పేట, ఆగస్టు 16 : డెంగీ, చికున్ గున్యా, మలేరియా వంటి సంక్రమిత వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, జ్వరాలు నమోదవుతున్న ప్రాంతాల్లో ఫీవర్ సర్వే పకడ్బందీగా చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మండలంలోని జయన్నతిరుమలాపురం గ్రామంలో డ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. గ్రామంలో గతనెల డెంగీ కేసు నమోదైన ఇంటిని పరిశీలించారు. ఇంటివారితో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నిల్వ నీటిలో డెంగీ కారక దోమలు వృద్ధి చెందుతాయని అందుకని నీరు నిల్వ ఉండకుండా పారబోయాలని అవగాహన కల్పించారు. ప్రతి శుక్రవారం అరగంట సమయం కేటాయించి నిల్వనీరు పారబోస్తే దోమల వ్యాప్తిని అరికట్టవచ్చన్నారు. జ్వరాలు నమోదవుతున్న ప్రాంతాల్లో సర్వే నిర్వహించి రక్తనమూనాలు సేకరించి వ్యాధి లక్షణాలు కనుకోవాలని ఆదేశించారు. డెంగీ, చికున్ గున్యా, మలేరియా వంటి సంక్రమిత వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి రిజిస్టర్లు, స్టాక్ నిల్వలు పరిశీలించారు. ఆయన వెంట జిల్లా వైద్య శాఖ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సాయినాథ్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి లక్ష్మీబాయి, తాసీల్దార్ తిలక్ కుమార్‌రెడ్డి ఎంపీడీవో శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.

వనపర్తి పట్టణంలో..

వనపర్తి టౌన్, ఆగస్టు 16 : డెంగీ, చికున్ గున్యా, మలేరియా వంటి సంక్రమిత వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం డ్రై డేను పురస్కరించుకొని వనపర్తి జిల్లా కేంద్రంలోని బ్రహ్మంగారి వీధిలో ఇంటింటికి తిరిగి వారితో మాట్లాడి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా పారబోయాలని కాలనీవాసులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, జిల్లా వైద్యాధికారి సాయినాథ్‌రెడ్డి, కౌన్సిలర్ బ్రహ్మం, ఆశవర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

వనపర్తి టౌన్, ఆగస్టు 16: ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఎంఈవోలు, కాంప్లెక్స్ హెచ్‌ఎంలతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదు శాతంతో పాటు పదో తరగతి ఉత్తీర్ణత శాతం పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. కొంతమంది ఉపాధ్యాయులు సమయపాలన పాటించడంలేదని ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని, ఉదయం 9గంటల వరకే పాఠశాలలో హాజరు కావాలని ఆదేశించారు. ప్రతి ఉపాధ్యాయుడు తన సెల్‌ఫోన్‌లో జీపీఎస్ కెమెరా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని పాఠశాలకు చేరుకున్న వెంటనే సెల్ఫీ ఫొటో తీసుకొని సంబంధిత హెచ్‌ఎంలకు పంపాల్సి ఉంటుందన్నారు. ఎంఈవోలు, క్లస్టర్ హెచ్‌ఎంలు, జిల్లా విద్యాధికారులు పర్యవేక్షించాలని, విధులపై నిర్లక్ష్యం వహించే ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. రెండో జత ఏకరూప దుస్తులను ఇవ్వలేదని ఫిర్యాదులు వచ్చాయని, రేపటిలోగా విద్యార్థులకు రెండో జతను పంపిణీ చేయాలన్నారు. ఆంగ్ల మాధ్యమంలోనే బోధన చేయాలని, ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో అమలు కావడం లేదన్నారు. విద్యార్థులు డ్రాప్ అవుట్ లేకుండా చూసుకోవాలన్నారు. గతేడాది పదో తరగతిలో అత్యల్ప ఉత్తీర్ణత శాతం అవుతున్న పాఠశాల హెచ్‌ఎంలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో జిల్లా విద్యాధికారి గోవిందరాజులు, ఎంఈవోలు, జీహెచ్‌ఎంలు ఉన్నారు.

జయన్న తిరుమలాపురంలో ప్రజల ఆరోగ్య వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

ప్రజలకు అవగాహన కల్పించాలి

- అదనపు కలెక్టర్ నర్సింగ్‌రావు



పీహెచ్‌సీని తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ నర్సింగ్‌రావు

ఇటిక్యాల, ఆగస్టు 16 : సీజనల్ వ్యాధులపై ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ నర్సింగ్‌రావు సూచించారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీని శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ఏయే కారణాల చేత వ్యాధులు వస్తున్నాయి వాటి లక్షణాలను బట్టి వారు వైద్యం ఎలా పొందాలి అనే విషయాలను ఎప్పటికప్పుడు తెలియజేయాల్సిన బాధ్యత వైద్య సిబ్బంది ఉందన్నారు. అపోహలతో సీరియస్‌నెస్ లేకుండానే మందులను విస్తృతంగా వాడేయటం మంచిది కాదనే విషయాలను ప్రజలకు తెలుపాలన్నారు. అనుకోకుండా సంక్రమించిన వ్యాధులపై వారి అనుమానాలను నివృత్తి చేసుకునేందుకు పీహెచ్‌సీకి రప్పించేలా ప్రయత్నం ఉండాలన్నారు. ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లో పర్యటించి మలేరియా, డెంగీ లక్షణాలు ఏవైనా ఉన్నాయా తెలుసుకోవాలన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో అజర్ మహ్మద్ మెనుద్దీన్, వైద్యాధికారులు రాజశేఖర్, సుష్మ, పార్మాసిస్ట్ భిక్షపతి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్ క్షేత్రానికి బస్సులు ప్రారంభించాలి

ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న అలంపూర్ నాయకులు

అలంపూర్, ఆగస్టు 16 : జిల్లా కేంద్రం నుంచి అలంపూర్ క్షేత్రానికి ఆర్టీసీ బస్సు సర్వీసులు ప్రారంభించాలని అలంపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ, కౌన్సిలర్లు సుష్మా, ఇంతియాజ్‌అలీ, సుదర్శన్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం గద్వాల ఆర్టీసీ డిపో మేనేజర్ మురళిని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏదైనా కార్యక్రమాలు ఉన్నప్పుడు మాత్రమే అలంపూర్‌కు ప్రత్యేక బస్సులు నడిపిస్తున్నారని, మిగతా రోజుల్లో పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలోనే ఏకైక శక్తిపీఠం జోగుళాంబ బాలబ్రహ్మేశ్వరస్వామి, నవబ్రహ్మలయాలు వెలిసిన అలంపూర్ క్షేత్రానికి రాష్ట్రంలోని ఆయా జిల్లాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు వస్తుంటారన్నారు. అందుకని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జిల్లా కేంద్రం నుంచి జోగుళాంబ ఆలయానికి ప్రత్యేక బస్సు సర్వీసులు నడిపించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. డీఎంను కలిసిన వారిలో మోహన్‌రెడ్డి, నారాయణరెడ్డి, వెంకటేశ్, మద్దిలేటి, మక్తార్, దేవరాజ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు రెండో విడుత యూనిఫాంలు పంపిణీ

ఖిల్లాఘణపురం, ఆగస్టు 16: మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో ప్రభుత్వం విద్యార్థులకు అందజేసే రెండో విడత దుస్తులను శుక్రవారం ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు అందజేశారు. ఎంఈవో ఉషారాణి ఆదేశాల మేరకు మండల కాంప్లెక్స్ హెచ్‌ఎం కాళిదాస్, పాఠశాల ఇన్‌చార్జి శ్రీనివాసులు ఎంఐఎస్ కో-ఆర్డినేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఐఈఆర్ పీలకు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు దుస్తులను అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది అర్జున్, కృష్ణవేణి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఉన్నారు.

మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

మహిళలతో సమావేశం నిర్వహిస్తున్న ఐద్వా నాయకులు

పాన్‌గల్, ఆగస్టు16: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఇచ్చిన హామీలు అమలుపర్చాలని ఐద్వా మహిళాసంఘం జిల్లా నాయకులు చిట్టెమ్మ, అనిత అన్నారు. శుక్రవారం మండలంలోని తెల్లరాళ్లపల్లి తండా మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళకు రూ.2500, వడ్డీలేని రుణాలు తదితర పథకాలను చిత్తశుద్ధితో అమలుపర్చాలని కోరారు. కార్యక్ర మంలో నాయకులు శాంతమ్మ, శాలమ్మ, సాయిలీల, చిలకమ్మ, మాణిక్యమ్మ పాల్గొన్నా రు.

అధికార పార్టీ నిర్లక్ష్యంతో బీళ్లుగా భూములు

వనపర్తి టౌన్, ఆగస్టు 16 : అధికార పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతో వానకాలంలో కూడా చెరువులు నింపకపోవడంతో వ్యవసాయ భూములు బీళ్లుగా మారాయని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్ , పలుస రమేశ్‌గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మెట్టుపల్లి, ఈదుల చెరువు, నల్ల చెరువు తదితర చెరువులను శుక్రవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలం పూర్తి కావస్తున్నా .. తలాపున కృష్ణానది పొంగి పొర్లుతున్నా.. ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంతో శ్రీశైలం, సాగర్ డ్యాంలు నిండి సముద్రంలో నీరు వృథాగా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వనపర్తి జిల్లాలో వర్షపాతం లోటు ఉండడంతో చెరువుల్లో కూడా నీరు నింపకపోవడంతో ఆయకట్టులు, బోర్లు ఎండిపోయిన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ఏలూరు నుంచి గుడిపల్లి మెయిన్ కెనాల్ నుంచి ఎంజే 3 కాల్వ ద్వారా వనపర్తి పట్టణం, మండల చెరువులు నింపే అవకాశం ఉందని, పాలకుల నిర్లక్ష్యంతో చెరువులు నింపలేకపోయారన్నారు. రైతులకు పంట పరిహారం కట్టించి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించకపోతే బీఆర్‌ఎస్ పార్టీ తరఫున చీఫ్ ఇంజినీరింగ్, ఇరిగేషన్ కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఇంతవరకు రైతు భరోసా ఇవ్వలేదని, రుణమాఫీ పేరుతో మాయమాటలు చెప్పి కాలం గడుపుతున్నారని, తక్షణమే రైతులకు న్యాయం చేయాలని వారు కోరారు. చెరువులను సందర్శించిన వారిలో బీఆర్‌ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటీ శ్రీధర్, కౌన్సిలర్ కంచె రవి, ఉంగ్లం తిరుమల్, నాగన్నయాదవ్, బండారు కృష్ణ, ప్రేమ్ నాథ్‌రెడ్డి, నాయకులు దేవళ్ల నర్సింహ, రఘువర్ధన్‌రెడ్డి, పరంజ్యోతి తదితరులు ఉన్నారు.

చెరువులను పరిశీలిస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

ప్రభుత్వ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల, ఆగస్టు 16: ప్రభుత్వం పేదల ఆరోగ్య పరిరక్షణ కోసం అందించే సాయాన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సూచించారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల మున్సిపాలిటీలోని 6వ వార్డుకు చెందిన పరశురాముడుకి మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.2.50లక్షల ఎల్‌వోసీని శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే మల్దకల్ మండలంలోని ఎల్కూరు గ్రామానికి చెందిన పద్మకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, రామకృష్ణశెట్టి, రఘు, రామచందర్, నర్సింహులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి టౌన్, ఆగస్టు 16 : అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకానికి అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎస్సీ అభివృద్ధి అధికారిణి నుషిత శుక్రవారం ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 10వ తేదీ వరకు ఉపకార వేతనాల కోసం విద్యార్థులు ఈ పాస్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లాకు చెందిన ఎస్సీ విద్యార్థులు విదేశాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యను అభ్యసించే వారు అర్హులన్నారు.

హ్యాండ్‌లూమ్ టెక్నాలజీ కోర్సుల ప్రవేశాలకు..

వనపర్తి టౌన్ /గద్వాల టౌన్ ఆగస్టు 16 : ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్‌లూమ్ టెక్నాలజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వనపర్తి, గద్వాల జిల్లా సహాయ సంచాలకుడు గోవిందయ్య శుక్రవారం ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో మూడేళ్ల డిప్లొమా హ్యాండ్‌లూమ్ టెక్నాలజీ కోర్సులకు ఈనెల 31వతేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని, రాష్ట్రవ్యాప్తంగా 60 సీట్లు కేటాయించారని తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు tsht.telangana.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేయాలని, పూర్తి వివరాల కోసం తమ జిల్లాలలోని కలెక్టరేట్‌లో సంప్రదించాలని సూచించారు. ఈనెల 17న వనపర్తి , జోగుళాంబ గద్వాల, నాగర్‌కర్నూ ల్ జిల్లాలోని చేనేత సంఘాల అధ్యక్షులు , మాస్టర్ వీవర్స్ జోగుళాంబ గద్వాల జిల్లాలోని హరిత హోటల్‌లో జరిగే అవగాహన కార్యక్రమానికి హాజరు కావాలని తెలిపారు.

సమయపాలన పాటించాలి

పాన్‌గల్, ఆగస్టు 16: ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఎంపీడీవో గోపాల్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని అన్నారం ప్రాథమిక పాఠశాలను ఎంపీడీవో తనిఖీ చేసి ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకశ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. హెచ్‌ఎం బిచ్యా, పంచాయతీ కార్యదర్శి బొజ్యా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొత్తచట్టాలపై అవగాహన

అలంపూర్, ఆగస్టు 16 : ఇటీవల ప్రభుత్వం అమలు చేస్తున్న కొత్త చట్టాలపై వాహనదారులకు అలంపూర్ పట్టణంలో శుక్రవారం ఎస్సై నాగరాజు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు, వాహన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వివరించారు. అనంతరం డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి పలువురికి జరిమానా విధించారు. అలాగే ఉండవెల్లి మండలం అలంపూర్ చౌరస్తాలో కూడా ఎస్సై శ్రీనివాస్‌నాయక్ కూడా వాహనదారులకు కొత్త చట్టాలపై అవగాహన కల్పించారు.

ఆలయ నిర్మాణ పనులకు రూ.5లక్షల విరాళం

కొత్తకోట, ఆగస్టు16 : మండలంలోని కానాయపల్లి స్టేజీ సమీపంలోని దత్తకోటిలింగేశ్వర ఆలయ నిర్మాణానికి శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తరపున సతీశ్ రూ.5లక్షల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. వనపర్తి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత రూ.5లక్షల విరాళాన్ని అందజేసి మొక్కు చెల్లించుకున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి కండక్టర్ శేఖరయ్య, మహేశ్వర్, జగదీశ్, అర్చకులు అనిల్, జగదీశ్, నాయకులు సతీశ్, చీర్ల చందర్, వెంకటేశ్, మధుగౌడ్, రమేశ్, మన్యంకొండ, రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలి

ఎర్రవల్లి చౌరస్తా, ఆగస్టు 16 : నూతనంగా ఏర్పడ్డ ఎర్రవల్లి మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని శుక్రవారం కలెక్టర్‌కు సంతోష్‌కు ఎర్రవల్లి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మండలకేంద్రంలో తాసీల్దార్ కార్యాలయం మాత్రమే ఉందని, దానితోపాటు అన్ని కార్యాలయాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో గ్రామస్తులు రాగన్న, పెద్దలక్ష్మన్న, రాముడు, ధర్మారెడ్డి, కృష్ణ, లాలుబాషా ఉన్నారు.

ఉద్యోగాల పేరిట మోసం చేసిన వ్యక్తికి రిమాండ్

గద్వాల అర్బన్, ఆగస్టు 16 : ఉద్యోగాలు ఇప్పిస్తానని డబ్బులు తీసుకున్న కేసుల్లో నిందితుడిని శుక్రవారం రిమాండ్‌కు తరలించినట్లు గద్వాల టౌన్ ఎస్సై శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎస్సై కథనం ప్రకారం జిల్లా కేంద్రంలో ఉద్యోగాలు ఇప్పిస్తామని బాధితుల నుంచి రూ.లక్షల వసూలు చేసిన నేపథ్యంలో బాధితుల ఫిర్యాదు మేరకు..పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. జిల్లా కేంద్రంలోని న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన ఇర్ఫాన్ కలెక్టరేట్‌లో అధికారులతో సత్సంబంధాలు ఉన్నాయని కలెక్టరేట్‌లో కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగాలు ఇపిస్తానని బాధితులకు మాయమాటలు చెప్పి వారి నుంచి రూ.3లక్షల వసూలకు పాల్పడ్డాడు. అలాగే గతంలో ఉండవెల్లి పోలీస్ స్టేషన్‌లో కూడా ఉద్యోగాల పేరిట ఒక కేసు నమోదైంది. ఉద్యోగాల పేరిట మోసం చేసిన కేసులో ఇర్ఫాన్‌ను గురువారం రాత్రి కోర్టులో జడ్జి ముందు హాజరుపర్చగా..రిమాండ్ విధిస్తూ తీర్పును వెల్లడించినట్లు తెలిపారు. కోర్టు ఆదేశాల మేరకు ఇర్ఫాన్‌ను రిమాండ్‌కు తరలించారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

ఉండవల్లి ఆగస్టు 16 : ఉండవెల్లి మండలంలోని వీకేర్ సమీపంలోని ఆర్డీఎస్ కాల్వలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. మృతుడికి వయస్సు దాదాపు 55 ఏండ్లు ఉంటాయని, ఒంటిపై నీలి రంగు గీతల లుంగీ ధరించి ఉన్నాడని చెప్పారు. ఆచూకీ తెలిసిన వారు ఫోన్ 8712670284 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

చికిత్స పొందుతూ యువతి మృతి

ఉండవెల్లి, ఆగస్టు 16 : చికిత్స పొందుతూ యువతి మృతిచెందిన ఘటన శుక్రవారం చోటు చేసుకున్నది. ఎస్సై శ్రీనివాస్ కథనం వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూల్ జిల్లా ఈ తాండ్రపాడు గ్రామానికి చెందిన మద్దిలేటి కూతురు ప్రియాంక(19) గురువారం ఆటోను లారీని ఢీకొన్న ఘటనలో తీవ్రంగా గాయపడింది. కర్నూల్ ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందినట్లు ఎస్సై వెల్లడించారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

గద్వాల అర్బన్, ఆగస్టు 16 : కోల్‌కతాలో వైద్యురాలిపై లైంగిక దాడిచేసి హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని వైద్యులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ప్రధాన రహదారులో వైద్యురాలి హత్యను నిరసిస్తూ గురువారం కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైద్యులు కిశోర్ కుమార్, మోహన్‌రావు మాట్లాడుతూ రోగుల ప్రాణాలను కాపాడేందుకు వైద్యులు శక్తివంచన మేరకు ప్రయత్నం చేస్తారని, అలాంటి వైద్యులపై దాడులు జరగడం అమానుషం అని విచారం వ్యక్తం చేశారు. ఈ ఘతూకానికి పాల్పడిన వ్యక్తిని ఉరి తీయాలని డిమాండ్ చేశారు. అలాగే వైద్యులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాలను కోరారు. కార్యక్రమంలో వైద్యులు శ్యాం, నళిని, వృషాలి, నవీన్‌క్రాంతి ఉన్నారు.

నిల్వ నీళ్లే రోగాలకు మూలం

- డీఎంహెచ్‌వో జయచంద్ర మోహన్

పెబ్బేరు, ఆగస్టు 16 : నిల్వ ఉన్న నీటిలోనే దోమలు వృద్ధి చెంతాయని అందుకే తరచూ ఆ నీటిని పారబోయాలని డీఎంహెచ్‌వో జయచంద్ర మోహన్ అన్నారు. శుక్రవారం ఫ్రైడే డ్రైడే సందర్భంగా ఆయన పెబ్బేరు, కంచిరావుపల్లిలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం వ్యాధులు ప్రబలుతున్న కారణంగా వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే, నిల్వనీటి విషయంలో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. టైర్లు, కుండలు, డ్రమ్ములు, ఎయిర్‌కూలర్లు, ట్యాంకులు తదితర వాటిల్లో నిల్వ నీటిని పారబోయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, కమిషనర్ ఆదిశేషు, వైద్య సిబ్బంది రాజశేఖర్, లావణ్య, యోగేశ్ పాల్గొన్నారు.

పెబ్బేరులో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న డీఎంహెచ్‌వో

పరిసరాల్లో నిల్వ నీరు ఉండొద్దు

అమరచింత, ఆగస్టు 16: అంటువ్యాధుల నివారణకు ప్రజలు తమ ఇంటి పరిసరాల్లో వర్షపు నిల్వ నీరు లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ సూచించారు. శుక్రవారం పదో వార్డులో చేపట్టిన డ్రై డే కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రజలకు అంటువ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోపి, కమిషనర్ నూరున్ నజీబ్, అధికారులు పాల్గొన్నారు.

శాగాపూర్‌లో టైర్లలోని నీటిని తొలగిస్తున్న వైద్యాధికారి చంద్రశేఖర్

అప్రమత్తంగా ఉండాలి

పాన్‌గల్, ఆగస్టు16: వానకాలం వచ్చే విషజ్వరాల బారి నపడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ చంద్రశేఖర్ అన్నారు. మండలకేంద్రంతో పాటు తెల్లరాళ్లపల్లి, శాగాపూర్ గ్రామాల్లో జ్వరపీడిత సర్వే కార్యక్రమాన్ని చేపట్టారు. పరిసరాల్లో చెత్తాచెదారం, మురుగు కుంటలు తొలగించడం వంటి పారిశుధ్యం చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే డెంగీ, మలేరియా, చికున్ గున్యా, వైరల్ జ్వరాలు విజృంభించి ప్రజారోగ్యాన్ని కాటేస్తాయని తెలిపారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం, దోమలు ఇంట్లోకి రాకుండా తలుపులు, కిటికీలకు దోమతెరలతో వాడాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో రామయ్య వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఉద్యానవన కళాశాల విద్యార్థులు

పెద్దమందడి, ఆగస్టు 16: జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీల్లో మోజర్ల ఉద్యాన కళాశాల విద్యార్థులు పాల్గొని రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల అసోసియేషన్ డీన్ పిడిగం సైదయ్య తెలిపారు. అండర్-23 బాలుర విభాగంలో షార్ట్‌పుట్, డిస్కస్‌త్రోలో ఎ.అరుణ్‌కుమార్ ప్రథమ స్థానం, అండర్- 23 బాలికల విభాగంలో హరిక లాంగ్‌జంప్‌లో ప్రథమ స్థానం, పురుషుల పరుగుపందెం విభాగంలో 1500మీటర్లలో వంశీకృష్ణ ప్రథమ స్థానంలో నిలిచినట్లు చెప్పారు. ఈ నెల 17,18 తేదీల్లో మెదక్ జిల్లాలోని ఇందిరా గాంధీ స్టేడియంలో జరుగనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో వీరు పాల్గొంటారని తెలిపారు. అనంతరం పోటీల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులకు ఆయనతో పాటు ఓఎస్‌ఏ డాక్టర్ రాజశేఖర్, అసోసియేట్ ప్రొఫెసర్ పూర్ణిమ మిశ్రా, ఫిజికల్ డైరెక్టర్ మహేశ్ రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చి కళాశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అభినందించారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



బీచుపల్లిలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహిస్తున్న దృశ్యం

మల్దకల్, ఆగస్టు 16 : జోగుళాంబ గద్వాల, వనపర్తి జిల్లాలో ఆయా మండలకేంద్రాలతో పాటు వివిధ గ్రామాల్లో శ్రావణ రెండో శుక్రవారాన్ని పురస్కరించుకొని వరలక్ష్మీ వ్రతాలను మహిళలు భక్తిశ్రద్ధలతో ఆచరించారు. అలంపూర్ జోగుళాంబ బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయం యాగశాలలో చండీ హో మాలు నిర్వహించగా అమ్మవారి ఆలయంలో కుంకు మార్చనలు, తిశతి, ఖడ్గమాల మొదలగు పూజలు చేశారు. సంధ్యా సమయంలో జోగుళాంబ ఆలయంలో రథోత్సవం నిర్వహించారు. బీచుపల్లి క్షేత్రంలోని కోదండరామాలయంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. మల్దకల్‌లోని ఆదిశిలా క్షేత్రంలోని లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీలక్ష్మీదేవి అమ్మవారికి అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. పెబ్బేరులో షిర్డీ సాయిబాబా, అయ్యప్ప స్వామి ఆలయాల్లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని శిశుమందిర్ , రామాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పెబ్బేరులో సాయి ఆలయంలో వ్రతంలో పాల్గొన్న మహిళలు

కొత్తకోటలో వ్రతాన్ని నిర్వహిస్తున్న మహిళలు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★ I, MOHAMMAD AMZAD HUSSAIN, S/o: MOHAMMED HUSSAIN, R/o: 5-4-85/F/20, Tayyab Nagar, Mahabub Nagar - 509001, Changed my name as MOHAMMED AMJAD MIYA
NT-MBNR

CHANGE OF NAME
★ I, MOHAMMED NAJEEMOHINUDDIN, S/o: MOHAMMED GOUSE MOINODDIN, Passport No: T 4821761, R/o: 4-2-16/6/E/1, Ramaiah Bowli, Mahabub Nagar - 509001, Changed my name as MOHAMMED NAJEEMOHINODDIN.
NT-MBNR

PLOT FOR SALE
★జడ్చర్ల టౌన్‌లో @ DTCP, RERA అప్రూవ్డ్ వెంచర్‌లో వెంటనే ఇళ్ళు కట్టుకోవడానికి అనువైన ప్లాట్స్, సీసీ రోడ్స్, బ్యాంక్ లోన్‌తో కలవు. 6309977999
NT- 40

FARM PLOTS SALE
★బాలానగర్ జడ్చర్ల బెంగుళూరు హైవేకి గజం: 3,999/- శ్రీగంధం చెట్లతో & యాచారం సాగర్ హైవే గజం: 4,999/- ఫ్రూట్ ప్లాంటేషన్‌తో ఫార్మాసిటీ, RRRకి దగ్గరలో, స్పాట్ రిజి॥ 7780483434.
NT-332573

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

CHANGE OF NAME
★ I, MOHAMMED AZHAN TEHAMI S/o MOHAMMED MUBEEN UDDIN, R/o H.No: 1-4-38/B/3, Rajendranagar Town and Dist Mahabubnagar T.G., hereby declare that I have changed my name from MOHAMMED AZHAN THAMI (old name) to MOHAMMED AZHAN TEHAMI S/o MOHAMMED MUBEEN UDDIN(new name).
NT-MBNR

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580
NT- 332617

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794